ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాదకద్రవ్యాల రహిత దేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. కృత్రిమ మేధ ఆవిష్కరణలు, పారదర్శకత, సామర్థ్యానికి సరికొత్త పునాదిగా మారుతోందని కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈనెల 28 వ తేది ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

4. రెండు టీ 20ల సిరీస్ లో భాగంగా భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ ఈ సాయంత్రం బెల్ ఫాస్ట్ లో ప్రారంభమైంది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది.

**PM-VERMA ARTICLE**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యంతో 'నషా ముక్త్ భారత్ అభియాన్' ప్రచారం ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. మాదకద్రవ్య రహిత దేశాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతపై కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ

రాసిన వ్యాసాన్ని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. మాదకద్రవ్యాల రహిత దేశాన్ని, తద్వారా 'వికసిత భారత్'ను నిర్మించే మహాకార్యంలో ప్రతి పౌరుడూ, ముఖ్యంగా యువత భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

**FUR REV. SHAH- NCORD MEETING**

డ్రగ్స్ మహమ్మారి జాతీయ భద్రత, సామాజిక స్థిరత్వం, ఆర్థిక ప్రయోజనాలతో పాటు దేశ యువతను తీవ్రంగా వేధిస్తోందని, దీనిపై అందరూ కలిసికట్టుగా యుద్ధం ప్రకటించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ 10వ అత్యున్నత స్థాయి సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ... 2004 నుండి 2014 మధ్య కాలంలో సుమారు 26 లక్షల కిలోల సింథటిక్ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకోగా, 2014 నుండి 2026 మధ్య కాలంలో ఈ పరిమాణం 1.18 కోట్ల కిలోలకు పెరిగిందన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపట్టిన ప్రచారం నిరంతరాయంగా ముందుకు సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని హోంమంత్రి స్పష్టం చేశారు.

**S/B- AMIT SHAH**

**NSD**

**VP - NASHA MUKT BHARAT**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, నషా ముక్త్ భారత్ ను నిర్మించేందుకు సామూహికంగా కృషి చేయాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తున్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు  ఇతర సంస్థలను ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్ లో అభినందించారు.

NSD

**PM SEYCHELLES VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి ఈనెల 29 వరకు సీషెల్స్ దేశంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆదేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా హాజరవుతారు. ఈ

వేడుకలలో భారత రక్షణ దళాల బృందం, రెండు నావిక దళ నౌకలు పాల్గొంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తన పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ పేట్రిక్ హర్మి నీతో సమావేశం అవుతారు.

NSD

**SHEKHAWAT- AI INNOVATION**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ఆవిష్కరణలు, పారదర్శకత, సామర్థ్యానికి సరికొత్త పునాదిగా మారుతోందని కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ( ICAI) నిర్వహించిన 'AI ఇన్నోవేషన్ సమ్మిట్'లో మంత్రి ప్రసంగిస్తూ... వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేయడంలో ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి తెలిపారు. దేశ ప్రగతి, ఆవిష్కరణలు, పరివర్తనాత్మక మార్పులను ముందుకు తీసుకెళ్లడంలో కృత్రిమ మేధ, చార్టర్డ్ అకౌంటెన్సీ వృత్తి రెండూ అత్యంత కీలకమైనవని షెకావత్ స్పష్టం చేశారు.

<u>బైట్ ... షెకావత్, కేంద్ర మంత్రి</u>

**NSD**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 28 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 135 సంచిక.

**NSD**

**MANOHAR LAL-SERC**

ఫోరమ్ ఆఫ్ రెగ్యులేటర్స్ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ అధ్యక్షత వహించారు. అన్ని రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ మండలి, ఉమ్మడి విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్‌పర్సన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి, వారి సమస్యలను వేగంగా పరిష్కరించడానికి ఒక పారదర్శకమైన,

బాధ్యతాయుతమైన నియంత్రణ వ్యవస్థ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది వ్యాపార సరళీకరణ, జీవన సరళీకరణను మరింత పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

**NSD**

**DHARMENDRA PRADHAN-BHUTAN**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు భూటాన్ విద్యాశాఖ మంత్రి యీజాంగ్ దే థాపాతో సమావేశమయ్యారు. ఉపాధ్యాయుల శిక్షణ, నైపుణ్యాభివృద్ధి-ఉపాధి అవకాశాలు, డిజిటల్ విద్య, కృత్రిమ మేధ, పర్యాటకం, వైద్యం, సంపూర్ణ ఆరోగ్యం వంటి అంశాలపై చర్చించామని సామాజిక మాధ్యమ వేదికగా తెలిపారు. అభ్యాసం, ఆవిష్కరణలు, సామర్థ్య పెంపొందింపు వంటి వాటిపై ఇరు దేశాలు కలిసి పనిచేయడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**NSD**

**JAISHANKAR-EU JOURNALISTS**

వివిధ ఐరోపా దేశాలకు చెందిన పాత్రికేయుల బృందంతో కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ లో ప్రస్తుతం జరుగుతున్న తీవ్రమైన పరిణామాలు, మార్పులు, ప్రపంచంలో నెలకొన్న అస్థిరత, భారత్-యూరప్ దేశాల మధ్య పెరుగుతున్న పరస్పర అవగాహన, సహకారం గురించి మంత్రి వారితో చర్చించారు. జర్నలిస్టుల భారత పర్యటన, ఇక్కడి అనుభవాలు.. భారతదేశంపై వారికి మరింత లోతైన అవగాహనను కల్పిస్తాయని, అలాగే భారత్-యూరప్ భాగస్వామ్య శక్తిసామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని డాక్టర్ జైశంకర్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**MUHARRAM**

ఈరోజు దేశ వ్యాప్తంగా మొహర్రం ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. సత్యం, ధర్మం, న్యాయాన్ని రక్షించడం కోసం కర్బలా యుద్ధంలో ప్రాణాలర్పించిన ప్రవక్త ముహమ్మద్ మనవడు

హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల అమరత్వానికి గుర్తుగా ఈ రోజును పాటిస్తారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపులు నిర్వహిస్తారు.

**PM - IMAM HUSSAIN**

మొహర్రం పండుగ సందర్భంగా హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుర్తు చేసుకున్నారు. హజ్రత్ ఇమామ్ సత్యం, న్యాయం అన్వేషణలో స్థిరంగా ఉండాలని ఎందరిలోనో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాడని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ పండుగ ధైర్యం, విశ్వాసంతో కూడిన శాశ్వత స్థిరత్వానికి గుర్తుగా నిలుస్తుందని నరేంద్ర మోదీ తెలిపారు.

**NSD**

**REV. IND VS PAK - HOCKEY**

లండన్‌లోని లీ వ్యాలీ హాకీ అండ్ టెన్నిస్ సెంటర్‌లో జరిగే FIH ప్రో లీగ్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో భారత పురుషుల హాకీ జట్టు తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

నిన్న ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత సమయానికి స్కోరు 2-2తో సమం కాగా, షూటౌట్‌లో భారత్ 4-1తో ఓటమిపాలైంది. ఆ మ్యాచ్ ముగిసిన 24 గంటల లోపే భారత్ మళ్లీ ఇప్పుడు పాకిస్తాన్‌తో తన సెమీ-ఫైనల్ ముందస్తు మ్యాచ్ ఆడబోతోంది.

**NSD**

**IRCTC TOURISM**

భారత్ గౌరవ్ డీలక్స్ టూరిస్ట్ రైలు' ద్వారా **“డివైన్ ఈస్ట్ టెంపుల్ టూర్”** పేరిట 11 రోజుల ప్యాకేజీని ఐఆర్‌సీటీసీ ప్రకటించింది. ఢిల్లీలో ప్రారంభమయ్యే ఈ రైలు ప్రయాణం ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తుంది.

**NSD**

**IMD WEATHER**

పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, కోస్తా ఆంధ్రప్రదేశ్, కోస్తా కర్ణాటక, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**CRICKET IND- IRELAND**

రెండు టీ 20 ల సిరీస్ లో భాగంగా భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ ఈ సాయంత్రం బెల్ ఫాస్ట్ లో ప్రారంభమైంది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందే సమయానికి ఐర్లాండ్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 68 పరుగులతో ఆడుతోంది.

**NSD**

**SANJIO EP-I 26.06.2026**

**PM-VERMA ARTICLE**

Prime Minister Narendra Modi today said that Nasha Mukt Bharat Abhiyan has become a mass movement driven by public participation. Mr Modi said this while sharing an article of Minister of State for Social Justice and Empowerment B L Verma on the importance of building a drug-free India. In a social media post, the Prime Minister called upon every citizen to join the mission of building a drug-free India and a Viksit Bharat. In his article, Mr Verma said that the Government considers drug abuse a critical issue linked to the future of India's youth and the progress of the nation. The Minister called upon every citizen of the country, especially the youth, to become a part of this national campaign against drug abuse. He urged everyone to come together to turn this invocation into a mass resolve and move forward together towards a drug-free India, for the sake of building a developed India. He added, this resolve will serve as a strong foundation for the building of Viksit Bharat.

**<><>SUPARNA/RISHU/1601 HRS**

**BS DP-I 31.05.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani on Sunday. It will be the 135th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>AMAN/1204 HRS**

**SHUKLA DP-I 26.06.2026**

**VP - NASHA MUKT BHARAT**

Vice President C P Radhakrishnan today called upon people to reaffirm the collective resolve to build a Nasha Mukt Bharat on the International Day Against Drug Abuse and Illicit Trafficking. In a social media post, Mr Radhakrishnan appreciated the universities, educational institutions and organisations that are actively carrying this movement forward. He said their efforts are making a meaningful contribution towards building a stronger, healthier and addiction-free India. The Vice President urged everyone to stand together to spread awareness, support those in recovery and inspire youth to choose hope, health and purpose over addiction.

**<><>NITIKA/0935 HRS**

**SANJIO EP-I 26.06.2026**

**FUR REV. SHAH- NCORD MEETING**

Home Minister Amit Shah today called for a united war against drugs saying that drug menace threatens national security, social stability, economic interests and the future of youth and the country. He urged spiritual leaders, youth, and mothers to come together on a single platform to win this war. Mr. Shah made these remarks while addressing the the 10th Apex-Level Meeting of the Narco-Coordination Centre (NCORD) in New Delhi. He said that between 2004 and 2014, authorities seized around 2.6 million kilograms of synthetic drugs. In comparison, between 2014 and 2026, the quantity of synthetic drugs seized increased to 11.8 million kilograms. He said the figures show that the government's campaign against drug trafficking is making steady progress.

**(S/B- Amit Shah)**

Speaking about the anti-narcotics efforts, Mr Shah said that the Narcotics Control Bureau-NCB has developed several online portals to facilitate the timely sharing of information related to drug crimes.He urged all Chief Secretaries and Directors General of Police to upload details of drug-related cases on these portals within a fixed timeline. He said that that timely sharing of information would help the government to monitor cases more effectively and provide states with necessary feedback and suggestions to improve investigations and enforcement. He stressed that better coordination and the use of technology are essential for strengthening the country's campaign against drugs and drug trafficking networks.

**(S/B- Amit Shah)**

During the meeting, Home Minister released the Vision Document on Narcotics Control 2026-2029, prepared through extensive consultations with various stakeholders. The document will provide a roadmap for tackling the drug menace through coordinated measures focusing on demand reduction, supply reduction, and rehabilitation. It will also outline strategies to address emerging challenges such as synthetic drugs and darknet-enabled trafficking, while promoting greater awareness, treatment, and rehabilitation services.

Home Minister Amit Shahalso laid a detailed roadmap to achieve the vision of a drug-free India. The Meeting was organised by the Narcotics Control Bureau. During the meeting, Mr. Shah launched the Vision Document on Narcotics Control (2026-2029). The Home Minister also launched a Drug Disposal Fortnight under which over two lakh nine thousand five hundred kilograms of seized narcotic substances, valued at around six thousand crore rupees, will be destroyed. The initiative will send a strong message to the drug cartels and play a crucial role in deterring drug trafficking.

**<><> AKSHIT/AMAN/1628**

**SHUKLA MP-I 25.06.2026**

**PM SEYCHELLES VISIT**

Prime Minister Narendra Modi will be on a state visit to Seychelles from 27th to 29th of this month to attend the Golden Jubilee celebrations of the

National Day of Seychelles as the Guest of Honour. Prime Minister last visited Seychelles in 2015. External Affairs Ministry said in a statement that a contingent of the Indian defence forces, along with two Indian Navy ships, will participate in the celebrations. During the visit, Prime Minister will hold talks with President of Seychelles, Dr. Patrick Herminie and review the full spectrum of bilateral cooperation and exchange views on regional and international issues of mutual interest. Prime Minister will also address the National Assembly of Seychelles and interact with members of the Indian diaspora.Our correspondent reports that India and Seychelles share a longstanding partnership rooted in shared historical, cultural and people to people ties. As a key maritime neighbour in the Indian Ocean region, Seychelles holds a special place in India's Vision MAHASAGAR (Mutual and Holistic Advancement for Security and Growth Across Regions) and the commitment to the Global South. The visit will reaffirm the strong and enduring friendship between India and Seychelles and reinforce the shared commitment of both countries to enhance the bilateral relationship across all sectors.

**CB/Suparna/0451**

**SANJIO EP-I 26.06.2026**

**DHARMENDRA PRADHAN-BHUTAN**

Union Education Power Dharmendra Pradhan today met Bhutan's Education Minister Yeezang De Thapa. In a social media post, Mr Pradhan said that the discussions focused on training of teachers, skilling and employability, digital education and AI, sustainable tourism, traditional medicine and holistic well-being. The Minister said, there is immense potential for both the countries to collaborate on larger platforms of learning, innovation and capacity building. He said that India-Bhutan partnership is anchored in shared aspirations for the future and spiritual bonds. They emphasized on India-Bhutan cooperation in education, skills and knowledge partnerships.

**<><>AKSHIT/RISHU/1610**

**SANJIO EP-I 26.06.2026**

**SHEKHAWAT- AI INNOVATION**

Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat today said that Artificial intelligence is becoming the new foundation of innovation, transparency and efficiency. Addressing the AI Innovation

Summit organised by the Institute of Chartered Accountants of India in New Delhi, the Minister said that modern technology and innovation plays a crucial role in realizing the resolve for a developed India. He highlighted the pivotal role of Artificial Intelligence and the Chartered Accountancy profession in driving development, innovation and transformative change. Talking to media, Mr Singh said that Artificial Intelligence is set to transform every sector across the world and impact the lives of individuals in a significant way.

**BYTE- GAJENDRA SINGH SHEKHAWAT**
**https://x.com/PTI_News/status/2070422355214753884?s=20**

**<<<>>> SHIVANG/ 1643**

**SANJIO EP I 26.6.26**
**IRCTC TOURISM**

Indian Railway Catering and Tourism Corporation, IRCTC has introduced a new tourism circuit titled "Divine East Temple Tour" on its Bharat Gaurav Deluxe Tourist Train. The 11-day rail-based journey offers devotees and travelers a unique opportunity to visit some of the most revered pilgrimage destinations along with culturally rich heritage sites across Uttar Pradesh, Odisha, West Bengal and Jharkhand.

The journey will begin from Safdarjung, Delhi and would cover Varanasi, Puri, Konark, Chilika, Bhubaneswar, Kolkata, Gangasagar and Baidyanath Dham before returning back to Delhi. The significant sites that will be toured are Kashi Vishwanath Temple and Ganga Aarti at Varanasi. From there, the journey will continue to Puri, and offering darshan at the revered Shri Jagannath Temple, along with a tour of the comprehensive Odisha circuit including Bhubaneswar, Dhauli Shanti Stupa, Udayagiri and Khandagiri Caves, and the Konark Sun Temple.

Kolkata will be visited next, covering landmarks such as Victoria Memorial and an evening sunset cruise on river Hooghly gliding past the historic ghats and the iconic Howrah Bridge and Vidyasagar Setu. Other significant temples that will be covered are Kalighat Mandir, Dakshineshwar Kali Mandir along with Belur Math. Day excursion of the sacred shores of Gangasagar, including a holy dip at the Sagar Sangam and darshan at Kapil Muni Temple is one of the main attractions of this tour. The final destination of the tour is Baidyanath Dham, one of the twelve Jyotirlingas

of Lord Shiva, before returning to Delhi on 5th October.

The Bharat Gaurav Deluxe Tourist Train is equipped with modern amenities such as well-appointed cabins in AC III, AC II and AC I category.

IRCTC has launched this special train tour at a price of one lakh 13 thousand 530 rupees per person for 1AC class, one lakh six thousand 145 rupees for 2AC and 91 thousand 370 rupees for 3 AC Class. Package Price covers train journey in respective classes, accommodation in 3 star Hotels, all meals, all transfers and sight-seeing in AC Vehicles, Travel Insurance and services of IRCTC Tour Managers. Bookings for the Divine East Temple Tour are open on IRCTC's tourism portal and through authorized IRCTC tourism offices across the country.

**<><>Suparna/1609**

**SANJIO EP-I 26.06.2026**

**MANOHAR LAL-SERC**

Union Minister of Power Manohar Lal today chaired the Forum of Regulators meeting with Chairpersons of all State Electricity Regulatory Commissions and Joint Electricity Regulatory Commissions in New Delhi. During the meeting, he stressed that a transparent, predictable, and responsive regulatory framework is vital to ensuring reliable, quality power supply, faster grievance redressal, and promoting Ease of Doing Business and Ease of Living. The Power Minister deliberated on advancing key regulatory reforms to strengthen the power sector, improve the financial and operational performance of Distribution Companies, and ensure timely, consumer-centric service delivery. He added, a strong regulatory ecosystem will be instrumental in building an efficient, resilient, and future-ready power sector.

**<><>AKSHIT/RISHU/1543**

**SANJIO EP-I 26.06.2026**

**JAISHANKAR-EU JOURNALISTS**

External Affairs Minister Dr S Jaishankar today interacted with a group of journalists from various European countries in New Delhi. The Minister spoke to them about the profound transformations underway in India, the current state of flux the world is in, and the growing convergences between India and Europe. Dr Jaishankar also expressed confidence that their engagements and travels in India will promote a deeper understanding of India and the potential of India-Europe partnership.

**<><>SUPARNA/RISHU/1751 HRS**

**BS DP-II 26.06.2026**

**REV. IND VS PAK - HOCKEY**

In Men's Hockey, India will face arch-rivals Pakistan in its penultimate FIH Pro League match at the Lee Valley Hockey and Tennis Centre in London this evening. The match is scheduled to begin **at 10:30 PM.** The two teams met earlier this week, in which India secured a thrilling 4 -3 victory in the opening game of the London leg. India will return to action less than 24 hours after their match against England yesterday, which they lost 4-1 in the shootout after the scoreline ended in a 2-2 draw at regular time.

**<><><><>RUPESH/NET/1330 HRS**

**BS DP-II 26.06.2026**

**CRICKET IND- IRELAND**

In Men's Cricket, India will take on hosts Ireland in the first T20 International of the two-match series in Belfast today. The match is scheduled to begin at 6 PM. The series marks the start of a new T20 cycle for India, who will be playing its first T20 International since lifting the T20 World Cup.

Captain Shreyas Iyer will lead a young squad that includes 15-year-old batting prodigy Vaibhav Sooryavanshi. The 15 year-old will become the youngest player to represent India in international cricket if he takes the field today. Ireland will be led by new full-time captain Lorcan Tucker. The second and final T20 International of the series will be played on Sunday.

<><><>**RUPESH/NET/1153 HRS**